సైదాబాద్‌లో అమ్మవారి ఘటం ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు

ఘనంగా ఫలహార బండ్ల ఊరేగింపు

సైదాబాద్, జూలై 29 : ఆషాఢమాసం బోనాల ఉత్సవాలు రెండు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి.. మొదటి రోజు అమ్మవారికి బోనాలు సమర్పించగా.. రెండో రోజు సోమవారం ఘటాల, ఫలహార బండ్ల ఊరేగింపును అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. వాడవాడలా అమ్మవారి భక్తి పాటలు మారుమ్రోగాయి. శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి ఫలహారపు బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో అసోసియేషన్ చైర్మన్, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, అధ్యక్షులు మల్లేశ్, కడారి రాంకుమార్, మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్, సంగోది పరమేశ్ కుమార్, గౌలికర్ పూర్ణచందర్, కోళ్ల గోపి, దినేశ్, శ్రీనివాస్ చందర్జీ, అశీష్ గౌలికర్, గోవింద్, వినయ్, సంపత్, జైల్‌సింగ్, తదితరులు పాల్గొని అమ్మవారి రంగం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఘటాల ఊరేగింపు అనంతరం సైదాబాద్ దోభీఘాట్ చౌరస్తాలో గావుపట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహార బండ్ల ఊరేగింపుకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై పూజలు చేశారు.



అమ్మవారి ఘటాల ఊరేగింపులో శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ కమిటీ చైర్మన్ సుభాష్ చందర్జీ, కడారి రాంకుమార్, పూర్ణచందర్, సహదేవ్‌యాదవ్, తదితరులు

ఘటాల ఊరేగింపులో వివిధ వేషధారణలతో కళాకారులు

శివాజీ, ఝాన్సీలక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు, భారతమాత వేషధారణలతో యువత..

సైదాబాద్ రెడ్డిబస్తీలో ఫలహార బండ్ల ఊరేగింపులో ఎంపీ డీకే అరుణకు జ్ఞాపికను అందజేస్తున్న సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి ,తదితరులు

దేవతామూర్తుల వేషాధారణలతో చిన్నారులు

దళితుల సమస్యల పరిష్కారానికి కృషి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ఎమ్మార్పీఎస్ నాయకులతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, జూలై 29 : దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కందపెద్ద నర్సింహ సోమవారం ఆమెను కలిసి వివిధ సమస్యలపై చర్చించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో దళితులకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి రూ.10లక్షలను ఆర్థిక సాయం చేసినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్ల చిన్నచూపు చూస్తుందని తెలిపారు. దళితులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారి పట్ల నిర్లక్ష్యం చేస్తుందని పేర్కొన్నారు. తక్షణమే దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఆదుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటూ ప్రభుత్వంపై సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దళితులను అన్ని విధాలుగా ఆదుకో వాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లెల్ల కృష్ణారెడ్డి, ఊటు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పద్మశాలి సంఘం ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభం



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేస్తున్న వల్లకాటి రాజ్‌కుమార్

మన్సూరాబాద్, జూలై 29: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టీఆర్‌పీఎస్) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు ఎన్నికల షెడ్యూల్‌ను ఇటీవల విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆగస్టు 18న నిర్వహించనున్న ఎన్నికల కోసం సోమవారం, మంగళవారం నామినేషన్లు స్వీకరించనున్నారు. అందులో భాగంగా వల్లకాటి రాజ్‌కుమార్ ప్మదశాలి సంఘం అధ్యక్షుడిగా పోటీ చేసేందుకు వనస్థలిపురంలోని కర్నాటి గార్డెన్ నుంచి చింతలకుంటలోని ఎల్‌పీటీ మార్కెట్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల కా ర్యాలయం వరకు భారీ ర్యాలీగా తరలివచ్చి నామినేషన్ దాఖలు చేశారు. సంఘం అధ్యక్షుడు వేముల బాలరాజ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం కొనసాగింది. ఎన్నికల అధికారులుగా రిటైర్డ్ తాసీల్దార్‌లు రావిరాల నర్సయ్య, ఉదయ్‌కుమార్ భువనగిరి, హైకోర్టు అడ్వకేట్ మాచర్ల రంగయ్య వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మల్లయ్య, కోశాధికారి వల్లకాటి రాజ్‌కుమార్, కార్యదర్శులు గంజి శ్రీనివాస్, బింగి నవీన్‌కుమార్, పగిడిమర్రి హరి, సీతా వైద్యంకిషోర్, సంఘం మాజీ అధ్యక్షుడు గోశిక యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

మన్సూరాబాద్, జూలై 29: సీఎం సహాయనిధి ద్వార పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. బీఎన్‌రెడ్డి నగర్‌కు చెందిన హన్యశ్రీ, మునుగోడు నియోజకవర్గానికి చెందిన లక్ష్మమ్మ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ నగరంలోని వేర్వేరు దవాఖానల్లో చికిత్స పొందారు. చికిత్స అయిన ఖర్చులను భరించలేని స్థితిలో ఉన్న కుటుంబసభ్యులు విషయాన్ని ఉప్పల శ్రీనివాస్‌గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి సీఎం సహాయనిధి ద్వార హన్యశ్రీ చికిత్సకు రూ. 60 వేలు, లక్ష్మమ్మ చికిత్సకు గాను రూ. 16 వేలను మంజూరు చేయించారు. మంజూరు చేయించిన సదరు చెక్కులను సోమవారం నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు.

బాధిత కుటుంబానికి సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న శ్రీనివాస్‌గుప్తా

చిత్తడి రోడ్డుకు మరమ్మతులు..

స్వంత ఖర్చులతో పనులు.. ఉదారత చాటుకున్న తాజా మాజీ సర్పంచ్

రహదారిపై మొరం పోయించి చదును చేపిస్తున్న రామక్రిష్ణారెడ్డి

కందుకూరు, జూలై 29 : మండల పరిధిలోని నెదునూరులో గల ప్రభుత్వ మోడల్ స్కూల్‌తో పాటు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే రహదారి చిత్తడిగా మారింది. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారి మరింత చిత్తడిగా మారింది. విషయం తెలుసుకున్న తాజా బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ కాసుల రామక్రిష్ణారెడ్డి.. తన స్వంత ఖర్చులతో రోడ్డుపై మొరం పోయించి చదును చేయించారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంతో బీఆర్ఎస్ నాయకులు పోలెమోని లక్ష్మణ్, నల్లి శ్రీధర్, పోలెమోని నగేశ్, దేవరకొండ చంద్రమౌళి, పడమటి జైపాల్‌రెడ్డి, ఇటమోని నర్సింహ, రాజు, వడ్డె బాబు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనగర్ కాలనీలో బోనాల ఉత్సవాలు

బోనాల ఉత్సవాల్లో కాలనీ వాసులు

ఆర్కేపురం, జూలై 29 : సరూర్‌నగర్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలో బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. కాలనీలోని శ్రీ మైసమ్మ అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు మందుల శ్రీధర్‌రాజ్, వాయన్న యాదవ్, రాష్ట్ర బీసీ నాయకుడు గట్ల రవీంద్ర, మహేశ్ యాదవ్, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్‌చారి, లక్ష్మీనారాయణ, చక్రాల వెంకటేశ్, జెల్లా రిషి, వేణుగోపాల్, వెంకట గాంధీ, రామన్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ బలోపేతానికి కృషి చేయాలి

అనిల్‌కు నియామకపత్రం అందజేస్తున్న శ్రీనివాస్, రాజు

కందుకూరు, జూలై 29 : మండలంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్‌ల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు సౌకుంట్ల శ్రీనివాస్, కార్యదర్శి మండల రాజు తెలిపారు. సోమవారం జరిగిన మండల ప్రఖండ నూతన కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. సమష్టిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. హిందూ సంప్రదాయాలను కాపాడాలని కోరారు. అనంతరం నూతనం కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా ఎగ్గిడి అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడిగా అక్కనపల్లి నవీన్, ప్రధాన కార్యదర్శిగా మాదరమోని సురేశ్, భజరంగ దళ్ సంయోజక్‌గా అయిల్ల దినేశ్‌లు నియమితులయ్యారు. కార్యక్రమంలో భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ ఎర్ర రాఘవేందర్, సహాయ సంయోజక్ మండల ఈశ్వర్‌లు పాల్గొన్నారు.

ముఖేష్ గౌడ్‌కు నివాళి

అబిడ్స్, జూలై 29 : మాజీ మంత్రి మూల ముఖేష్‌గౌడ్ 5వ వర్ధంతిని నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ సంస్మరణ సభలో పలువురు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొని ముఖేష్‌గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి, తెలంగాణ బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య..

చిక్కడపల్లి, జూలై 29: ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చిక్కడపల్లి పరిధిలో జరిగింది. ఎస్ఐ మౌనిక వివరా ల ప్రకారం.. అచ్చయ్యనగర్ ప్రాం తానికి చెందిన పి.కుమారస్వామి (27) ఫ్లవర్ డెకరేషన్ చేస్తాడు. భార్య రాత్రి భోజ నం చేయడానికి ఇంటి మొదటి అంతస్తులో ఉన్న భర్త కుమారస్వామిని పిలువగా తలుపులు తెరవలేదు. తలుపులు బద్దల కొట్టి చూడగా ఉరి వేసుకుని కనిపించాడు.

బోనాల ఉత్సవాలు, ఘటాల ఊరేగింపు

మలక్‌పేట, జూలై 29: ఆషాఢమాస బోనాల ఉత్సవాలు సోమవారం మూసారాంబాగ్, పాత మలక్‌పేట డివిజన్లలోని అమ్మవార్ల ఆలయాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. డప్పుల దరువులు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, భక్తుల కేరింతల నడుమ బోనాల ఉత్సవాలు, తొట్టెలు, ఘటాల ఊరేగింపు కనుల పండువగా జరిగింది. పాత మలక్‌పేట డివిజన్ దోభీగల్లీలోని నల్ల పోచమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మాదాసు మహేశ్‌బాబు, కోశాధికారి మాదాసు కామేశ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి బోనాల ఉత్సవాల్లో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారి ఘటాలు, ఫలహారబండి ఊరేగింపు డివిజన్‌లోని పలు కాలనీల మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దుర్గేశ్, గౌరేశ్, శ్రీదేవి, లలిత, జమున, అనిత, లత, రాము యాదవ్, దానకర్ణచారి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పోచమ్మ దేవాలయంలో అమ్మవారి బోనాల ఉత్సవాలు, ఘటాల ఊరేగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. అమ్మవారి ఆలయం నుంచి ప్రారంభమైన ఘటాల ఊరేగింపు డివిజన్‌లోని పలు కాలనీల మీదుగా కొనసాగింది. భక్తులు హారతులతో అమ్మవారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పీటీ శంకర్ ముదిరాజ్, సి.సురేశ్ కుమార్, ఎం.శ్రీనివాస్, టిల్లుసింగ్, టి.నరేందర్ ముదిరాజ్, రాజేశ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దోభీగల్లీలోని నల్లపోచమ్మ దేవాలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ మహేశ్‌బాబు, కోశాధికారి మాదాసు కామేశ్, దుర్గేశ్, గౌరేశ్, శ్రీదేవి, లలిత, జమున, అనిత, లత, రాము యాదవ్ తదితరులు

మూసారాంబాగ్ డివిజన్‌లో ..

మూసారాంబాగ్‌లోని సాయినగర్ పోచమ్మ దేవాలయంలో అమ్మవారి బోనాల ఉత్సవాలు, ఘటాలు, తొట్టెల, ఫలహారపు బండ్ల ఊరేగింపు కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దండెం రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోవుల రాములు, లిక్కిడి కృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, బొక్క గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు తదితరులు హాజరవగా, ఆలయ కమిటీ సభ్యుడు అమిత్‌కుమార్ వారిని సన్మానించారు. అదేవిధంగా ఫ్రెండ్స్ కాలనీలోని వడ్డెర బస్తీలో బంగారు మైసమ్మ అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, సభ్యులు యాదయ్య, బాలకృష్ణ, రాజు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్ పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ దండెం రాజశేఖర్‌రెడ్డి, నాయకులు బొక్క గోవర్ధన్‌రెడ్డి, గోవుల రాములు, అమిత్‌కుమార్, తదితరులు

అమ్మవారి ఘటాల ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు

సాయినగర్ పోచమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలు, ఘటాల ఊరేగింపు వేడుకలకు హాజరైన మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, రాములు, లిక్కిడి కృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలను సన్మానిస్తున్న ఆలయకమిటీ సభ్యుడు అమిత్‌కుమార్ ముదిరాజ్

సీసీ కెమెరాలతో పకడ్బందీగా నిఘా..

సుబ్రహ్మణ్యనగర్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏసీపీ కాశిరెడ్డి, కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, జూలై 29 : కాలనీలు, వీధుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా పకడ్బందీగా నిఘా ఉంటుందని వనస్థలిపురం ఏసీపీ పి.కాశిరెడ్డి, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం హయత్‌నగర్ డివిజన్‌లోని సుబ్రహ్మణ్యనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ.. అసాంఘిక కార్యక్రమాలు, దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు ఎం తగానో దోహదపడుతాయని తెలిపారు. వాస్తవ పరిస్థితులను నూతన టెక్నాలజీ విధానం ద్వారా తెలుసుకునేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. కాలనీలు, ఇంటి ఆవరణ పరిసరాల్లో ప్రతిఒక్కరూ బాధ్యతగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. హయత్‌నగర్ సీఐ రామకృష్ణ, ఎస్ఐ లింగారెడ్డి పాల్గొన్నారు.

దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

సుల్తాన్‌బజార్, జూలై 29 : ఆషాఢ బోనాల సందర్భంగా అమ్మవారి ఘటాల ఊరేగింపులో తనపై అకారణంగా దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని భూలక్ష్మి ఆలయ చైర్మన్ వై.బాబుగురు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ముస్లింజంగ్ వంతెన వద్ద చారిత్రాత్మక భూలక్ష్మి దేవాలయం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో కార్పొరేటర్ లాలాసింగ్, బీజేపీ నాయకులు గోవింద్ రాఠి, జిగ్నేశ్ జోషి, శ్రీరాంవ్యాస్, మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంఠం, రాజేశ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఆదివారం వేడుకల్లో భాగం గా ఘటాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఊరేగింపు సందర్భంగా షాహినాయత్ గంజ్ ఎస్ఐ రాజేశ్వర్‌రెడ్డి, కానిస్టేబుల్ నరేశ్‌ఛౌహాన్ తనపై అకారణంగా దాడి చేసి గాయపరిచారన్నారు. లాఠీలతో తీవ్రంగా కొట్టడంతో మోకాలి భాగంలో కమిలిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.